
సాక్షి విశాఖపట్నం

బుధవారం। 15। మే। 2024



మధ్యవర్తిత్వంతో కేసుల రాజీ

మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ చేసుకుంటే శాశ్వత ఫలితాలు పొందవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ అన్నారు. 8లో



22న నృసింహ జయంతి

సింహగిరిపై ఈనెల 22న నృసింహ జయంతిని నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. 8లో



ఇంకొన్నాళ్లు రైళ్లు రద్దు

విజయవాడ డివిజన్ పరిధిలో నడుస్తున్న పలు రైళ్లను మరికొంత కాలం రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ అధికారులు తెలిపారు. 8లో

న్యూస్‌రీల్


సింహాద్రి ఎన్టీపీసీకి ఎక్స్‌లెన్స్ అవార్డు



ప్రశంసాపత్రం

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ యాజమాన్యం మూడో పర్యాయం పర్యావరణ ఎక్స్‌లెన్స్ అవార్డును అందుకుంది. సింహాద్రి ఎన్టీపీసీ అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించిన అపెక్స్ ఇండియా ఫౌండేషన్(న్యూఢిల్లీ) ఈ నెల 4న గ్రీన్ లీఫ్ ప్లాటినం అవార్డు–2023ను ప్రదానం చేసింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు సింహాద్రి ఎన్టీపీసీ మూడవ సారి ఎంపిక కావడం విశేషం. పచ్చదనం, పరిశుభ్రమైన పర్యావరణానికి కృషి చేసినందుకు ఈ అవార్డు దక్కిందని ఎన్టీపీసీ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు.

ఇస్కాన్‌లో ప్రారంభమైన ఐవైసీ సమావేశాలు



ప్రసంగిస్తున్న కమల్ లోచన్ ప్రభూ

కొమ్మాది: సాగర్‌నగర్‌లోని ఇస్కాన్ మందిరంలో మూడు రోజుల పాటు జరిగే ఇస్కాన్ ఇండియా యూత్ కౌన్సిల్(ఐఐవైసీ) సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి సనాతన ధర్మాన్ని బోధించడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని కమల్ లోచన్ ప్రభు తెలిపారు. ఆధ్యాత్మిక భావనలు, సనాతన ధర్మం విశిష్టతను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా విశాఖ సాగర తీరంలో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు హరినామ సంకీర్తన నిర్వహించారు. మూడు రోజుల పాటు భాగవత ప్రవచనాలు, ప్రతి రోజూ ఉదయం 4.30 గంటల నుంచి ప్రత్యేక హారతి కార్యక్రమాలు, నగర సంకీర్తన నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో పరివ్రాజిక స్వామి మహారాజ్, రాధేశ్యామ్ ప్రభూ, ఇస్కాన్ అధ్యక్షుడు సాంబాదాస్ ప్రభూజీ, మాతాజీ నితాయి సేవిని తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 29న మెగా లోక్ అదాలత్

విశాఖలీగల్: మెగా లోక్ అదాలత్ జూన్ 29వ తేదీన నిర్వహించనున్నట్లు విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టులోని నూతన భవనం సమావేశ మందిరంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో రాజీ కలిగిన పెండింగ్ కేసులను పరిష్కరిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఇందులో రాజీ కలిగిన క్రిమినల్ సివిల్ కేసులు పారిశ్రామిక వివాదాల పరిధిలోని అన్ని కేసులు, చెల్లని చెక్ కేసులు, సివిల్ తగాదాలు, బ్యాంకింగ్, బీమా కంపెనీలు, రాజీ కాగలిగిన కేసులు, విశాఖలోని కేంద్ర కార్యాలయాలు, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోర్టు, హిందుస్థాన్ షిప్ యార్డ్, విశాఖ స్టీల్ ప్లాంట్, వివిధ ప్రైవేట్ రంగ సంస్థలు తమ కేసులను రాజీ చేసుకోవచ్చని న్యాయమూర్తి స్పష్టం చేశారు. కుటుంబ న్యాయస్థానం సంబంధించి కొన్ని కేసులు మాత్రమే రాజీ చేస్తామన్నారు. అన్ని వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవ ప్రాధికార సంస్థను సంప్రదించాలని కోరారు. సమావేశంలో న్యాయమూర్తితో పాటు న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎంవి శేషమ్మ, మెట్రోపాలిటీ సెషన్ జడ్జ్ ఎం.వెంకటరమణ, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి రాధారత్నం న్యాయమూర్తులు పాల్గొన్నారు.

21 నుంచి జూలో సమ్మర్ క్యాంప్

ఆరిలోవ : ఇందిరాగాంధీ జూ పార్కులో ఈనెల 21న సమ్మర్ క్యాంప్ ఉంటుందని జూ క్యూరేటర్ నందనీ సలారియా తెలిపారు. ఈ క్యాంప్‌ల్లో చిన్నారులకు మంచి అనుభూతిని అందించే విధంగా వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్యాంప్ రెండు విడతల్లో జరుగుతుందన్నారు. మొదట విడత బ్యాచ్ 5 నుంచి 11 ఏళ్ల మధ్య పిల్లలకు ఈనెల 21 నుంచి 25 వరకు.. రెండో విడత బ్యాచ్ 12 నుంచి 18 ఏళ్ల మధ్య పిల్లలకు ఈనెల 28 నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అరుదైన పక్షి జాతులు గురించి తెలుసుకోవడానికి పరిశోధనలు, బర్డ్ వాచ్, 'గైడెడ్ జూ టూర్' పేరుతో జూలోని వివిధ జాతుల వన్యప్రాణులు గురించి వివరిస్తారన్నారు. దీంతో పాటు జూలో వన్యప్రాణులకు అందిస్తున్న వైద్య సేవలు, జూలో వెటర్నరీ ఆస్పత్రి పరిశీలన తదితర కార్యక్రమాలు ఈ సమ్మర్ క్యాంప్‌లో నిర్వహిస్తామన్నారు. దీని కోసం రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500 చెల్లించాలన్నారు. నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ కిట్ అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 94408 10213ను సంప్రదించవచ్చు.

వెల్లివిరిసిన చైతన్యం

- సాయంత్రం వేళ పోటెత్తిన ఓటరు
- ప్రభుత్వ అనుకూల ఓటు కోసం బారులుదీరిన ప్రజలు
- ఇదే అధికార పక్షం విజయానికి కీలకం

విశాఖ పార్లమెంట్ పరిధి	
మొత్తం ఓటర్లు	19,27,303
పోలైన ఓట్లు	13,70,484
ఓటింగ్ శాతం	71.11%
2019లో ఓటింగ్ శాతం	67.26%
మొత్తం పురుషులు	9,48,403
ఓటు వేసిన పురుషులు	6,66,289
మొత్తం మహిళలు	9,78,785
ఓటు వేసిన మహిళలు	7,04,154
ఇతరులు	115
ఓటు వేసిన వారు	41

జిల్లాలో మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
20,12,373	14,09,118	70.02

భీమిలిలో అత్యధికం	విశాఖ దక్షిణలో అత్యల్పం	ఓటింగ్ పెరుగుదల	విశాఖ పశ్చిమ అత్యధికం	పెందుర్తి అత్యల్పం
75.96%	63.42%	4.22%	11.64%	- 0.36%

సాక్షి, విశాఖపట్నం: విశాఖ ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసింది. పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. గతంతో పోలిస్తే ఈ సారి ఓటింగ్ శాతం ఎక్కువగానే నమోదైంది. ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావించిన రాజకీయ పక్షాలు.. ఓటర్లను పోలింగ్ కేంద్రానికి వచ్చేలా ప్రోత్సహించాయి. ఓటు విలువను తెలుపుతూ ఎన్నికల కమిషన్ నిర్వహించిన ప్రచారం కూడా పోలింగ్ పెరిగేందుకు దోహదపడింది. 2019 ఎన్నికలతో పోల్చి చూస్తే విశాఖ జిల్లాలో 4.22 శాతం పోలింగ్ పెరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. జిల్లా పరిధిలో ఒక్క నియోజకవర్గం మినహా మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగింది. 2019 ఎన్నికలతో పోలిస్తే 2024లో భీమిలిలో 2.06 శాతం, విశాఖ తూర్పులో 3.91 శాతం, విశాఖ దక్షిణలో 2.27 శాతం, విశాఖ ఉత్తరలో 1.98 శాతం, విశాఖ పశ్చిమలో అత్యధికంగా 11.64 శాతం, గాజువాకలో 4.5 శాతం పోలింగ్ పెరగ్గా.. పెందుర్తిలో మాత్రం 0.36 శాతం తగ్గింది.

పశ్చిమాన 'ఆనందం'

పశ్చిమ నియోజకవర్గంలో భారీగా పోలింగ్ జరగడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. 2019 ఎన్నికల్లో కేవలం 58.14 శాతం మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈసారి మాత్రం సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఖుషీ అయిన ఓటర్లు 'ఆనందం'గా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోటీపడ్డారు. అందుకే జిల్లాలో అత్యధికంగా పోలింగ్ శాతం పెరిగిన నియోజకవర్గంగా విశాఖ పశ్చిమ నిలిచింది.

పార్లమెంట్ పరిధిలోనూ..

అసెంబ్లీ స్థానాలకు దీటుగానే విశాఖ ఎంపీ స్థానానికీ పోలింగ్ గణనీయంగా పెరిగింది. విశాఖ పార్లమెంట్ పరిధిలో భీమిలి, విశాఖ తూర్పు, పశ్చిమ, దక్షిణ, ఉత్తర, గాజువాకతో పాటు శృంగవరపు కోట నియోజకవర్గాలున్నాయి. శృంగవరపు కోట నియోజకవర్గంలో ఏకంగా 85.45 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా విశాఖ ఎంపీ స్థానంలో 19,27,303 మంది ఓటర్లుండగా 13,70,484 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019 ఎన్నికలతో పోలిస్తే విశాఖ ఎంపీ స్థానంలో 3.85 శాతం పోలింగ్ పెరిగింది



పెదజాలరిపేటలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

సాయంకాలం సంబరం

ఉదయం నుంచి కాస్త నెమ్మదిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల తర్వాత ఊపందుకుంది. ముఖ్యంగా మహిళా ఓటర్లు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులుదీరారు. చీకటిపడినా.. వర్షం కురిసినా.. ఏ మాత్రం చెక్కుచెదరకుండా ఓటు హక్కు వినియోగించుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రభుత్వానికి అనుకూల ఓటర్లంతా ఎలాగైనా.. మరోసారి సంక్షేమాభివృద్ధికి పట్టం కట్టాలన్న కృతనిశ్చయంతో ఓటు వేసినట్లు స్పష్టమవుతోంది. ఇదే అధికార పక్షం ఘన విజయానికి సంకేతాలన్న ట్రెండ్ కనిపిస్తోంది.

2019లో విశాఖ జిల్లాలో ఓటింగ్ జరిగిందిలా..

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
భీమిలి	3,05,958	2,26,112	73.90
విశాఖ తూర్పు	2,72,215	1,76,193	64.73
విశాఖ దక్షిణ	2,09,186	1,27,909	61.15
విశాఖ ఉత్తర	2,80,151	1,75,515	62.65
విశాఖ పశ్చిమ	2,36,310	1,38,066	58.14
గాజువాక	3,09,326	2,02,094	65.33
పెందుర్తి	2,68,537	2,00,697	74.74
మొత్తం	18,81,683	12,46,586	65.80

2024లో విశాఖ జిల్లాలో ఓటింగ్ జరిగిందిలా..

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
భీమిలి	3,63,013	2,75,747	75.96
విశాఖ తూర్పు	2,92,206	2,00,563	68.64
విశాఖ దక్షిణ	2,16,770	1,37,474	63.42
విశాఖ ఉత్తర	2,85,789	1,84,703	64.63
విశాఖ పశ్చిమ	2,13,439	1,48,942	69.78
గాజువాక	3,33,611	2,32,949	69.83
పెందుర్తి	3,07,545	2,28,740	74.38
మొత్తం	20,12,373	14,09,118	70.02

అతివలే ఓటెత్తారు

- ప్రతి చోటా మహిళా ఓటింగే అధికం
- పురుషులతో పోలిస్తే 1–2 శాతం ఎక్కువగా ఓటేసిన స్త్రీలు
- నిర్ణయాత్మక శక్తిగా మారిన తరుణులు
- సంక్షేమ పథకాలే పోలింగ్ కేంద్రాల వైపు నడిపించాయంటున్న విశ్లేషకులు
- గాజువాకలో పురుష ఓటర్లు అధికమైనా.. ఓటింగ్‌లో మహిళల్లోనే చైతన్యం

సాక్షి, విశాఖపట్నం: టైమ్ అయిందని తిరిగి వెళ్లిపోలేదు. ఇంట్లో పని ఉందని వెనుదిరగలేదు. సమయం ఎంతైనా సరే.. ఓటు వేసే వెళ్తామని డిసైడ్ అయ్యారు. సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో సరైన ప్రాధాన్యమిచ్చిన పార్టీకి మరోమారు అధికారం కట్టబెట్టేందుకు అతివలంతా ఏకమయ్యారు. ప్రతి నియోజకవర్గంలోనూ పురుషులతో పోలిస్తే తరుణుల ప్రభంజనమే కనిపించింది. సార్వత్రిక ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మహిళా ఓటింగ్ మారిన తీరు చూస్తే.. సంక్షేమ పథకాలే పోలింగ్ కేంద్రాల వైపు అడుగులు వేయించాయని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

జిల్లాలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో భారీ ఎత్తున మహిళా ఓటర్లు తరలివచ్చి ఓటేశారు. గత ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా క్లాస్, మాస్ అన్న తేడా లేకుండా అన్ని వర్గాల మహిళలు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. ఉదయం నుంచీ రాత్రి వరకూ క్యూలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అతివల ఓట్లే.. రాష్ట్రంలో మరో సారి చరిత్ర సృష్టించడంలో కీలకంగా మారనున్నాయన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సాయంత్రం 4 గంటల సమయంలో సింహభాగం మహిళలు పోలింగ్ కేంద్రాలకు పరుగులు తీశారు. రాత్రి వరకూ ఓపిగ్గా క్యూలైన్‌లో నిలబడి ఓటేశారు.

జోరువానలోనూ...

సాయంత్రం నుంచి క్యూలో నిలబడిన మహిళలు.. ఓటింగ్ ఆలస్యమవుతున్నా వేచి ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో రాత్రి 7 గంటల సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అయినా పోలింగ్ కేంద్రాలను వీడి వెళ్లేందుకు మహిళలెవ్వరూ ఆసక్తి చూపించలేదంటే.. ఓటు హక్కును వినియోగించుకోవాలన్న సంకల్పం వారిలో ఎంత బలంగా నాటుకుపోయిందో స్పష్టమవుతోంది. రాత్రి సమయంలో ఇంటి పనులు, వంట పనులు ఉన్నప్పటికీ.. ఓటు తర్వాతే ఏదైనా అని దృఢంగా నిశ్చయించుకున్నట్లు మహిళా ఓటర్లలో స్పష్టంగా కనిపించింది. మొత్తంగా పురుషులతో పోలిస్తే.. విశాఖ జిల్లాలో 37,320 మంది అతివలు ఎక్కువగా ఓటు వేశారు.

పురుషుల్ని వెనక్కి నెట్టేసి...

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి చోటా పురుష ఓటర్ల కంటే 1 నుంచి 2 శాతం అధికంగా మహిళలే ఓటు వేశారు. పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా సుమారు 4 శాతం మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 71,154 మంది పురుష ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రాగా.. 77,781 మంది అతివలు పోటెత్తడం గమనార్హం. ప్రతి నియోజకవర్గంలోనూ పురుషులతో పోల్చి చూస్తే మహిళలు 3 నుంచి 6 వేల వరకు అధికంగా ఓటు వేయడం విశేషం. తూర్పు నియోజకవర్గంలో గరిష్టంగా 8,100 మంది మహిళలు పురుషుల కంటే ఎక్కువగా ఓటు వేశారు.

గాజువాకలో..

ప్రతి నియోజకవర్గంలోనూ పురుష ఓటర్లతో పోలిస్తే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అయితే గాజువాకలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఇక్కడ మహిళల కంటే పురుషులే ఎక్కువగా ఉన్నప్పటికీ.. ఓటింగ్ విషయంలో మాత్రం అతివలే డామినేట్ చేశారు. నియోజకవర్గంలో 1,67,112 మంది పురుషులుండగా.. మహిళలు 625 మంది తక్కువగా 1,66,487 మంది ఉన్నారు. కానీ పోలింగ్ విషయంలో పురుషులు 1,14,844 మంది ఓటు వేయగా.. మహిళలు 3,261 మంది ఎక్కువగా ఓటు వేయడం గమనార్హం.



సంక్షేమ పథకాలే నడిపించాయి..

రాష్ట్రంలో ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తమ సంక్షేమ పథకాలన్నింటినీ దాదాపుగా మహిళా కేంద్రంగానే అమలు చేసింది. ఐదేళ్ల పాటు పథకాల డబ్బులన్నీ మహిళల ఖాతాల్లో జమ చేసింది. ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజంలో మహిళలకు ఓ గౌరవాన్ని కట్టబెట్టింది. ఈ కారణంగా మహిళల గుండెల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఎన్నికల ముందు నుంచే మహిళా ఓటర్లు ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నారన్న స్పష్టమైన సంకేతాలు కనిపించాయి. అందుకే పోలింగ్‌లోనూ మహిళా ఓటర్లు ఎక్కువగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు స్పష్టంగా తీర్పు ఇవ్వాలనే సంకల్పం అందరిలోనూ కనిపించిందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

అసెంబ్లీ	మొత్తం పురుష ఓట్లు	పోలైన ఓట్లు	శాతం	మొత్తం మహిళా ఓట్లు	పోలైన ఓట్లు	శాతం	వ్యత్యాసం
భీమిలి	1,78,090	1,35,301	75.97	1,84,908	1,40,446	75.95	5,145
తూర్పు	1,42,540	96,224	67.50	1,49,646	1,04,324	69.71	8,100
దక్షిణ	1,06,444	66,260	62.24	1,10,293	71,209	64.56	4,949
ఉత్తర	1,40,788	90,124	64.01	1,44,979	94,566	65.23	4,442
పశ్చిమ	1,05,202	71,154	67.63	1,08,226	77,781	71.87	6,627
గాజువాక	1,67,112	1,14,844	68.72	1,66,487	1,18,105	70.94	3,261
పెందుర్తి	1,52,592	1,11,970	73.37	1,54,948	1,16,766	75.36	4,796
మొత్తం	9,92,768	6,85,877	69.08	10,19,487	7,23,197	70.93	37,320

కాయ్ రాజా కాయ్

- రూ.లక్షల నుంచి కోట్లలో బెట్టింగులు
- కొన్నిచోట్ల పందేనికి భూములు కూడా..
- తేడా రాకుండా ఇరువర్గాలు అగ్రిమెంట్లు
- ఓటమి భయంతో కూటమి నాయకుల వెనకడుగు
- వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్సాహం



సాక్షి, విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మళ్లీ ప్రభంజనం స్పష్టం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. రెండోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావడం ఖాయమన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. సోమవారం జరిగిన పోలింగ్ సరళితో పాటు ఎన్నికలకు కొద్ది రోజుల ముందు వివిధ సంస్థలు జరిపిన సర్వేల్లో వైఎస్సార్‌సీపీకే ఓటర్లు పట్టం కట్టబోతున్నారని ఇప్పటికే తేటతెల్లం చేశాయి. దీంతో గెలుపుపై వైఎస్సార్‌సీపీ శ్రేణులతో పాటు పలువురు పందాలకు ముందుకొస్తున్నారు. పల్లెల్లోనే కాదు పట్టణాల్లోనూ భారీగా బెట్టింగులకు దిగుతున్నారు. పందాలపై ఆసక్తి ఉన్న వారు రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలో ఏ పార్టీకి అనుకూలంగా ఓట్లు పోలయ్యాయన్న దానిపై సోమవారం సాయంత్రం నుంచే తమకున్న పరిచయాలు, ఇతర మార్గాల ద్వారా ఆరా తీయడం మొదలు పెట్టారు. ఏ ప్రాంతంలో, ఏ వర్గం ఓట్లు ఎంతమేర ఎవరికి ఎంత పడ్డాయి? వంటి అంశాలపై మంగళవారం నాటికి నిర్ధారణకు వచ్చారు. ప్రధానంగా వృద్ధులు, మహిళలు, పేద, మధ్య తరగతికి చెందిన ఓటర్లు అత్యధికంగా వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గు చూపారు. ఇలా మెజార్టీ అంచనాలన్నీ వైఎస్సార్‌సీపీ గెలుపునే సూచిస్తుండడంతో ఓ నిర్ధారణకు వచ్చిన వీరు బెట్టింగులకు సిద్ధమయ్యారు. సోమవారం వరకు కూటమి గెలుస్తుందని ఊరేగిన వారంతా పోలింగ్ జరిగాక వెనక్కి తగ్గారు. ఇప్పుడు బెట్టింగ్‌లకు అంతగా ముందుకు రావడం లేదు. కొన్నిచోట్ల మాత్రం ఇంకా కూటమిపై ఆశలు పెట్టుకున్న వారు పందాలు కాస్తున్నారు. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల్లో బరిలో నిలిచిన అభ్యర్థులకంటే మళ్లీ ముఖ్యమంత్రి ఎవరన్న దానిపైనే బెట్టింగులకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రూ.లక్షల్లోను, అక్కడక్కడ రూ.కోట్లలోనూ సై అంటున్నారు. ఇంకొన్ని చోట్ల ఏకంగా భూములనే పణంగా పెడుతున్నారు. అంతేకాదు.. పందాలు కాసి ఫలితాలు వెలువడ్డాక తేడాలు రాకుండా లిఖిత పూర్వక అగ్రిమెంట్లు చేసుకుంటున్నారు.

రూ.లక్షల నుంచి కోట్ల వరకు..

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాల్లో పందాల సందడి జోరుగా కనిపిస్తోంది. పెందుర్తి నియోజకవర్గంలో కొంతమంది రూ.5 లక్షల నుంచి 50 లక్షల వరకు బెట్టింగులకు దిగారు. ఇక్కడ మళ్లీ వైఎస్సార్‌సీపీనే అధికారంలోకి వస్తుందని కొందరు, సిటింగ్ ఎమ్మెల్యే ఆదీప్‌రాజే రెండోసారి గెలుస్తారని పందాలు కాశారు. ఈ నియోజకవర్గంలోని ఓ గ్రామంలో వైఎస్సార్‌సీపీ, కూటమి నాయకులు తమ పొంట పొలాలను పణంగా పెట్టి పందెం వేశారు. ఆ మేరకు సాక్షుల సమక్షంలో స్టాంపు పేపర్లపై ఒప్పంద పత్రాలు రాసుకున్నారు కూడా. అలాగే భీమిలి, విశాఖ తూర్పు, విశాఖ ఉత్తర, విశాఖ పశ్చిమ, గాజువాక, నర్సీపట్నం తదితర నియోజకవర్గాల్లో పందాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నియోజకవర్గాల్లో కనీసం రూ.లక్ష నుంచి కోటి వరకు పందాలు నడుస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ, కూటమి అభ్యర్థుల మధ్య ఒకింత గట్టి పోటీ ఉన్న చోట్ల ఈ పందాలు మరింతగా కనిపిస్తున్నాయి. అలాంటి నియోజకవర్గాల్లో ఒకటికి రెండింతలు చొప్పున ఇచ్చేలా బెట్టింగులకు సిద్ధమవుతున్నారు. కాగా ఎన్నికల ముందు వరకు పందాలకు కాలు దువ్విన కూటమి శ్రేణులు.. పోలింగ్ తర్వాత వెనక్కి తగ్గారు. అదే సమయంలో గెలుపుపై ధీమాతో ఉన్న వైఎస్సార్‌సీపీ అభిమానులు మాత్రం దూకుడుగా ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఓటరు తీర్పు

- ఏయూలో స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈవీఎంలు
- మూడంచెల భద్రత ఏర్పాటు
- 20 రోజుల పాటు అభ్యర్థుల్లో టెన్షన్
- జూన్ 4న ఉత్కంఠకు తెర

విశాఖ సిటీ : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసింది. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తమైంది. ఇక లెక్కింపు మాత్రమే మిగిలింది. ఓటరు తీర్పుపై అభ్యర్థులతో పాటు ప్రజల్లో కూడా ఉత్కంఠ నెలకొంది. అయితే ఫలితాల కోసం 20 రోజుల పాటు వేచి చూడాల్సిందే. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపుతో టెన్షన్‌కు తెరపడనుంది. అప్పటి వరకు ఓటరు తీర్పు ఈవీఎంలలో భద్రంగా ఉండనుంది. విశాఖలో 7 అసెంబ్లీ, ఒక లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. జిల్లాలో 1991 పోలింగ్ కేంద్రాలకు గాను కొన్నింట్లో రాత్రి 11 గంటల వరకు ఓటింగ్ జరిగింది. అనంతరం ఎన్నికల అధికారులు రాత్రి పటిష్ట భద్రత మధ్య ఈవీఎం, వీవీ ప్యాట్లను ఆంధ్రా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించి భద్రపరిచారు.



స్ట్రాంగ్ రూమ్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకుడు అమిత్ శర్మ, కలెక్టర్ మల్లికార్జున

మూడంచెల భద్రత

స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. 20 రోజుల పాటు ప్రజా ఓటు భద్రంగా ఉండేందుకు అక్కడ మూడంచెల భద్రతను కల్పించారు. రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలను మోహరించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా కోసం ప్రత్యేకంగా సీసీ కెమెరాలు అమర్చారు. ఆయా ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్

స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించిన సీపీ

ఏయూలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ మంగళవారం సందర్శించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఏయూలో అదనపు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. అక్కడి పరసర ప్రాంతాలను పరిశీలించి భద్రతపై పలు సూచనలు చేశారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఏ చిన్న అవాంఛనీయ సంఘటనకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు.



ఏయూలోని స్ట్రాంగ్ రూమ్ వద్ద పహారా కాస్తున్న కేంద్ర బలగాలు

ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్

మహారాణిపేట : ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పరిధిలో ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లకు అభ్యర్థుల సమక్షంలో సీల్ వేశారు. ఈ ప్రక్రియను కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, సాధారణ పరిశీలకుడు అమిత్ శర్మ పరిశీలించారు. విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఈవీఎంలను ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచారు. ఈ రూమ్‌లకు సీల్ వేయడంతోపాటు కేంద్ర బలగాలతో పహారా కాస్తున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎన్నికల సిబ్బంది



ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తున్న కూలీలు

చికెన్ ధరలు

చికెన్ (కిలో) (వెన్‌కాబ్)

ఫారం ధర	: రూ.130
బ్రాయిలర్ (లైవ్)	: రూ.150
స్కిన్	: రూ.270
స్కిన్‌లెస్	: రూ.280

కోడిగుడ్ల ధరలు

	రూ.లలో (వందకు)
విశాఖ	550.00
విజయనగరం	554.00
శ్రీకాకుళం	554.00

ఓటింగ్ కాస్త పెరిగింది

- 2019లో భారీ పోలింగ్ నమోదు
- దానికి కొనసాగింపుగా 2024లో 0.34 పెరుగుదల
- పోటెత్తిన మహిళా ఓటర్లు



సాక్షి, అనకాపల్లి: జిల్లా ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసింది. పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. గత ఎన్నికల్లోలాగే ఈసారి కూడా భారీ పోలింగ్ నమోదైంది. ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావించిన రాజకీయ పక్షాలు.. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చేలా ప్రోత్సహించాయి. ఓటు విలువను తెలుపుతూ ఎన్నికల కమిషన్ నిర్వహించిన ప్రచారం కూడా పోలింగ్ పెరిగేందుకు దోహదపడింది. 2019 ఎన్నికల్లో 82.32 శాతం భారీ పోలింగ్ నమోదు కాగా ఈసారి స్వల్పంగా పెరిగి 82.66 శాతం నమోదైంది. అత్యధికంగా మాడుగులలో 86.02 శాతం, అత్యల్పంగా అనకాపల్లిలో 74.64 శాతం నమోదైంది. జిల్లా పరిధిలో ఒక్క నియోజకవర్గం మినహా మిగిలిన ఐదు నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం పెరిగింది. 2019 ఎన్నికలతో పోలిస్తే 2024లో చోడవరంలో 0.14 శాతం పెరిగింది. మాడుగులలో 2.43 శాతం, యలమంచిలిలో 1.17 శాతం, పాయకరావుపేటలో 0.28 శాతం, నర్సీపట్నంలో 1.43 శాతం పోలింగ్ పెరగ్గా.. అనకాపల్లిలో మాత్రం 2.9 శాతం తగ్గింది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ.. 4 తరువాత పెరిగింది. రాత్రి 8 గంటల సమయానికే 69.03 శాతం పోలింగ్ నమోదైంది. రాత్రి 8 నుంచి 11 గంటల మధ్య 13.57 శాతం ఓటింగ్ నమోదైంది.

జిల్లాలో 12,89,371 లక్షల ఓటర్లు ఉన్నారు. వారిలో మహిళలు 6,62,022 మంది మహిళలు గానూ 5,46,013 నమోదైంది. 6,27,321 మంది పురుషులకు గానూ 5,19,792 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోలింగ్ సరళి..

మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఆ ప్రభావం పోలింగ్‌పై పడింది. దాదాపు మూడు గంటల వరకు ఆ ప్రభావం కన్పించింది. సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఓటర్లు భారీగా బూత్‌లకు తరలి వచ్చారు. దాదాపు 60 శాతం బూత్‌ల వద్ద వందలు, వేలల్లో ఓటర్లు క్యూలైన్లలో బారులు తీరారు. పోలింగ్ ప్రారంభమైన తొలి రెండు గంటల్లో కేవలం 8.47 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. 9 గంటల నుంచి 11 గంటల మధ్య రెట్టింపు కన్నా ఎక్కువగా 19.97 శాతం నమోదైంది. మధ్యాహ్నం 1 గంటకు 37.83 శాతం, 2 గంటల సమయానికి 53.45 శాతం నమోదైంది. సాయంత్రం 4 గంటలకు 58.11 శాతం, సాయంత్రం 6 గంటల వరకూ 69.03 శాతం నమోదైంది. రాత్రి 8 గంటల వరకూ 69.67 శాతం, రాత్రి 8 నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకూ 13.57 శాతం పోలింగ్ నమోదైంది.

ఓటుతో పోటెత్తిన మహిళలు

కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా సాగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో మహిళా ఓటర్లు చైతన్యం ప్రదర్శించారు. గతేడాది కంటే ఈ ఏడాది మహిళా ఓటర్ల సంఖ్య పెరగడమే కాక.. పోలింగ్ శాతం కూడా పెరిగింది. పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరి తమ చేతిలో ఉన్న వజ్రాయుధంలాంటి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మహిళలకు మేలు జరగడంతో వారు వైఎస్సార్‌సీపీకే భారీ ఎత్తున పట్టం కట్టినట్టు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది 22,025 మంది మహిళా ఓటర్లు పెరిగారు.

అనకాపల్లి జిల్లాలో మొత్తం ఓటర్లు
12,89,371

పోలైన ఓట్లు
10,65,821

పోలింగ్ శాతం
82.66

మాడుగులలో అత్యధికం
86.02 శాతం

అనకాపల్లిలో అత్యల్పం
74.64 శాతం

ఓటింగ్ పెరుగుదల
0.34 శాతం

ఇంకొన్నాళ్లు రైళ్ల రద్దు

తాటిచెట్లపాలెం: దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న భద్రతా పనుల నిమిత్తం ఈ మార్గంలో నడుస్తున్న పలు రైళ్లు మరికొంతకాలం రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సందీప్ తెలిపారు. గుంటూరు–విశాఖపట్నం(17239) సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు, విశాఖపట్నం–గుంటూరు (17240) సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16వ తేదీ నుంచి 27వ తేదీ వరకు, విశాఖపట్నం–గుంటూరు–విశాఖపట్నం(22701/22702) ఉదయ్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు, రాజమండ్రి–విశాఖపట్నం–రాజమండ్రి(07466/07467) స్పెషల్ ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు రద్దయినట్లు పేర్కొన్నారు.

ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు

తాటిచెట్లపాలెం: పెయిరింగ్ రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున ఆయా స్టేషన్ల నుంచి బయల్దేరాల్సిన రైళ్లు రీ షెడ్యూల్ చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అంతే ఆలస్యంగా ఈ రైళ్లు ఆయా స్టేషన్‌లకు రాకపోకలు సాగించనున్నాయి.

- 14వ తేదీ ఉదయం 10.15 గంటలకు బెంగళూరులో బయల్దేరాల్సిన బెంగళూరు–అగర్తలా(12503) హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ సుమారు 20 గంటలు ఆలస్యంగా 15వ తేదీ ఉదయం 6గంటలకు బయల్దేరుతుంది.
- 14వ తేదీ ఉదయం 10 గంటలకు షాలిమర్‌లో బయల్దేరాల్సిన షాలిమర్–సికింద్రాబాద్(07226) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ 15వ తేదీ తెల్లవారు 2 గంటలకు బయల్దేరింది.
- 14వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు నాందేడ్‌లో బయల్దేరాల్సిన నాందేడ్–సంబల్‌పూర్(20810) ఎక్స్‌ప్రెస్ సుమారు రెండున్నర గంటలు ఆలస్యంగా రాత్రి 7గంటలకు బయల్దేరింది.

పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరీయర్ సర్వీస్ సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ అన్వేషికులకు పలు కోర్సుల్లో జూలై 1 నుంచి ఉచితంగా ఏడాది పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్సీ, ఎస్టీ సబ్ రీజినల్ ఎంప్లాయ్‌మెంట్ అధికారి నిట్టాల శ్యామ్ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంపిటేటివ్ పరీక్షలకు తర్ఫీదు శిక్షణ, 'ఓ'లెవెల్ కంప్యూటర్ ట్రైనింగ్, హార్డ్‌వేర్ ట్రైనింగ్, కంప్యూటర్ అప్లికేషన్, బిజినెస్, అకౌంటింగ్‌లో శిక్షణ, సైబర్ సెక్యూర్ వెబ్ డెవలప్‌మెంట్ అసోసియేట్‌లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఏడాది కాలం శిక్షణ ఉంటుందని, ఇంటర్ పూర్తిచేసిన 18 నుంచి 30 ఏళ్ల గల వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు జూన్ 15లోపు htt pr://dbtrcrt.ncr.gov.in/urerr/rifnup వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

వడదెబ్బకు వ్యక్తి మృతి



దుర్గారావు(ఫైల్)

పెదగంట్యాడ: నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో వడదెబ్బ తగిలి ఓ వ్యక్తి మృతి చెందాడు. న్యూపోర్టు పోలీసులు తెలిపిన వివరాలివీ.. ఎ.దుర్గారావు (48) అయ్యన్నపాలెంలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్‌కు వెళ్లాడు. మార్గమధ్యంలో ఎండ దెబ్బకు రోడ్డుపై పడిపోయాడు. స్థానికులు గమనించి వెంటనే సపర్యలు చేశారు. ఆపై 108కు సమాచారం అందజేశారు. 108 సిబ్బంది అక్కడకు చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. న్యూపోర్టు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దుర్గారావు భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు న్యూపోర్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

కంచరపాలెం: జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ కేంద్రాల్లో(ఐటీఐ) 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం https:// iti.ap.gov.in/ వెబ్‌సైట్ ద్వారా జూన్ 10లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలకు ఒక దరఖాస్తు సరిపోతుంది. నమోదు చేసుకున్న విద్యార్థులు ఈ నెల 20 నుంచి జూన్ 10వ తేదీ లోగా ప్రభుత్వ ఐటీఐ(ఓల్డ్) కంచరపాలెం, ప్రభుత్వ ఐటీఐ(బాలికలు)–ఇండస్ట్రియల్ ఎస్టేట్, ప్రభుత్వ ఐటీఐ(కొత్తది)–గాజువాక, ప్రభుత్వ ఐటీఐ–నరవలో వెరిఫికేషన్ చేయించుకుని కౌన్సెలింగ్‌కు అర్హత సాధించాలన్నారు. స్టీల్‌ప్లాంట్ ఆర్ కార్డుకు సంబంధించిన అభ్యర్థులు ప్రత్యేక కేటగిరీలో దరఖాస్తు చేసుకుని విధిగా వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా కేసుల రాజీ

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, చిత్రంలో పలువురు న్యాయమూర్తులు

విశాఖ లీగల్: మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ చేసుకుంటే శాశ్వత ఫలితాలు పొందవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయమూర్తుల సమావేశ మందిరంలో మంగళవారం 'మధ్యవర్తిత్వం న్యాయ సేవ ప్రాధికార సంస్థ సేవలు'అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. అపరిష్కృతంగా ఉన్న కేసులను కక్షిదారులు, వివిధ సంస్థలు మధ్యవర్తిత్వం ద్వారా రాజీ చేసుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. మెట్రోపాలిటన్ ప్రధాన సెషన్స్ జడ్జి ఎం.వెంకటరమణ మాట్లాడుతూ రాజీ చేసుకోవడంతో న్యాయస్థానాలపై ఒత్తిడి తగ్గడంతో పాటు కక్షిదారులకు మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాజీమార్గమే రాజమార్గం అన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బెవరా సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యవర్తిత్వానికి న్యాయవాదుల సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. న్యాయ సేవప్రాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి.శేషమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి రాధారత్నం, విశాఖ, అనకాపల్లి, అల్లూరి అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయమూర్తులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు ఇంకా జీతాల్లేవు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు ఈనెల 15వ తేదీ వచ్చినా జీతాలు అందలేదు. అటు యాజమాన్యం, ఇటు కార్మిక సంఘాల తీరుపై ఉద్యోగుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. నగరంలోని అన్ని పరిశ్రమల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేక స్థానం ఉండేది. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు కూడా ఆ గుర్తింపు కూడా లభించేది. అయితే గత ఆరు నెలలుగా వారి దుస్థితి దుర్భరంగా మారింది. ఎప్పుడు జీతాలు అందుతాయో తెలియని పరిస్థితి ఉద్యోగుల్లో నెలకొంది. గతంలోని బీఐఎఫ్ఆర్ సమయంలో, కరోనా సమయంలో కూడా నాటి యాజమాన్యాలు ఉద్యోగుల జీతాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవి. కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ ఆదేశాలో లేక యాజమాన్యం ఉద్దేశపూర్వక చర్యలో తెలియదు కాని ఇటీవల జీతాలకు ఆ ప్రాధాన్యత లేకుండా పోయింది. జీతాలు చివర ప్రాధాన్యతగా మారడంతో ఉద్యోగులకు కష్టాలు తప్పడం లేదు. ప్రతీ ఉద్యోగికి పిల్లల ఉన్నత విద్యాభాసం, అనారోగ్య పరిస్థితులు, ఈఎంఐ వంటి ఖర్చులు వెన్నంటి ఉంటున్నాయి. జీతాల చెల్లింపులో జరుగుతున్న అస్తవ్యస్త విధానం వల్ల ఇటీవల కాలంలో దాదాపు అందరూ ఉద్యోగులు డిఫాల్టర్లుగా మారుతున్నారు. అసలు ఈ పరిస్థితులకు కారణాలు పరిశీలిస్తే కార్మిక సంఘాలు అని చెప్పక తప్పదు. అయిన దానికి, కాని దానికి ధర్నాలు, రాస్తారోకోలు, ముట్టడిలు చేసే ప్రధాన కార్మిక సంఘాలు 15వ తేదీ వచ్చినా జీతాలు చెల్లించకపోయినా పట్టించుకోక పోవడం పట్ల ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యం వద్ద వారి లొంగుబాటుతనమే అని కార్మికులు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఇక గుర్తింపు యూనియన్ ఉందన్న విషయాన్ని కార్మికులు దాదాపు మర్చిపోయారు. తమ సొంత పనుల పట్ల ఉన్న శ్రద్ధ కార్మికుల జీతాలపై లేకపోవడం పట్ల కార్మికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఏది ఏమైనా యాజమాన్యం ఇచ్చినప్పుడు తీసుకోవడం పట్ల కార్మిక సంఘాల పట్ల నమ్మకం పోయిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

22న సింహగిరిపై నృసింహ జయంతి

- అదేరోజు నృసింహ హోమం
- ఆన్‌లైన్‌లో టికెట్లు
- ఈవో శ్రీనివాసమూర్తి



ఈవో శ్రీనివాసమూర్తిని సత్కరిస్తున్న దేవస్థానం ఉద్యోగులు

సింహాచలం: సింహగిరిపై ఈనెల 22న నృసింహ జయంతిని నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. అదేరోజు స్వాతి నక్షత్రం కూడా కావడంతో శ్రీ నృసింహ హోమాన్ని కూడా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఏర్పాట్లపై సింహగిరిపై మంగళవారం దేవస్థానం వైదికులు, అధికారులతో ఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఈసారి నృసింహహోమాన్ని ఆలయ ఉత్తర రాజగోపురం ఎదురుగా ఉన్న విశాల ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. స్వాతి హోమంలో పాల్గొనే భక్తులు [illegible] వెబ్‌సైట్‌లోకాని, సింహగిరిపై ఉన్న పీఆర్వో కార్యాలయంలో కానీ టికెట్లు పొందవచ్చని తెలిపారు. స్వయంగా నృసింహ హోమంలో పాల్గొనలేని భక్తులు పరోక్షంగా పాల్గొనే అవకాశం ఉందన్నారు. వారు కూడా పైన పేర్కొన్న వైబ్‌సైట్‌లో టికెట్లు తీసుకోవచ్చన్నారు. స్వాతి హోమం టికెట్ ధర రూ.2,500 ఉంటుందని తెలిపారు. అదేరోజు సాయంత్రం దేవస్థానంకి చెందిన శ్రీకృష్ణాపురంలో ఉన్న నృసింహస్వామి విగ్రహం వద్ద కూడా నృసింహ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

చందనోత్సవం విజయవంతం కావడంతో ఈవోకి అభినందలు

ఈనెల 10న జరిగిన చందనోత్సవం విజయవంతం కావడంతో దేవస్థానం ఉద్యోగులంతా ఈవో శ్రీనివాసమూర్తిని అభినందించారు. సమావేశం అనంతరం ఆయన్ని దుశ్శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. సమావేశంలో స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఇరగవరపు రమణాచార్యుల, ఈఈ రాంబాబు, ఏఈవోలు రమణమూర్తి, రాజేంద్రకుమార్, నరసింహరాజు, నరసింగరావు, సూపరింటెండెంట్లు అప్పలనాయుడు, వెంకటరమణ, ఎనమండ్ర అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపూర్‌రోడ్–టికిరి రెండో లైన్ పనుల పరిశీలన



విండో ట్రయలింగ్ ద్వారా ట్రాక్‌లను పరిశీలిస్తున్న సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్



రెండవ లైన్ పనులను పరిశీలిస్తున్న సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్, వాల్తేర్ అధికారులు

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ పరిధిలో కె.ఆర్.సెక్షన్‌లో నూతనంగా చేపట్టిన లక్ష్మీపూర్‌రోడ్–సింగారం–టికిరి రెండవ లైన్ పనులను సౌత్ ఈస్ట్రన్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ బ్రిజేష్‌కుమార్ మిశ్రా మంగళవారం పరిశీలించారు. ప్రతికూల పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టు పనులను విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కోరాపుట్–సింగపూర్ రోడ్ రెండవ లైన్ పనుల్లో భాగంగా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తున్నారు. సేఫ్టీ కమిషనర్‌తో వాల్తేరు అధికారులు విండో ట్రయలింగ్ ద్వారా ట్రాక్‌లను పరిశీలించారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన వసతులపై ఆరా తీశారు. వాల్తేరు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.జి.శ్రీనివాస్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ ఎం.ఎస్.ఎస్ వాలా, చీఫ్ బ్రిడ్జి ఇంజినీర్ వి.ఎస్.కె రాజ్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ అశోక్‌కుమార్, ఏడీఆర్ఎం(ఇన్‌ఫ్రా) సుధీర్‌కుమార్ గుప్తా, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ విష్ణుమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వెనుదిరిగిన బలగాలు

ముంచంగిపుట్టు: ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి పోలీసులు బలగాలు వెనుదిరిగాయి.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ఉన్నతాధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా ముంచంగిపుట్టు, పెదబయలు, జి.మాడుగుల మండలాల్లో కూంబింగ్ నిర్వహించారు.పోలింగ్ జరిగే మారుమూల గిరిజన పల్లెలకు అనుకొని ఉన్న ఒడిశా సరిహద్దు ప్రాంతం అంతా గ్రేహౌండ్స్,స్పెషల్ పార్టీ పోలీసులు బలగాలు ఎన్నికలు జరిగే మూడు రోజుల ముందుగానే చేరుకొని కూంబింగ్‌ను చేపట్టాయి. అటవీ ప్రాంతమంతా అణువణువునా జల్లెడ పట్టాయి.ఏవోబీ ప్రాంతం మొత్తాన్ని పోలీసులు వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ఒడిశా ఎస్‌వోజీ పోలీసు బలగాలు సైతం కూంబింగ్‌ను నిర్వహించాయి. గతంలో మావోయిస్టుల కార్యకలాపాలు అధికంగా ఉండే భూసిపుట్టు, జామిగుడ, ఇంజిరి, కోండ్రుం, రంగబయలు, బుంగాపుట్టు, గిన్నెలకోట పంచాయతీల్లో ఓటింగ్ శాతం పెరిగింది. ఎప్పుడూ 40శాతం దాటని ఆయా పంచాయితీల్లో ఈసారి 50 నుంచి 70శాతం వరకు పోలింగ్ నమోదు అయింది.ఎన్నికలంతా ప్రశాంతంగా ముగియడంతో బలగాలు కూంబింగ్‌ను ముగించుకొని మండల కేంద్రానికి చేరుకున్నాయి.

పాడేరులో జాతర సందడి

- 19 నుంచి మోదమ్మ ఉత్సవాలు
- చురుగ్గా ఏర్పాట్లు
- ముస్తాబవుతున్న పట్టణం

సాక్షి, పాడేరు: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం, గిరిజనుల ఇలవేల్పు పాడేరులోని మోదకొండమ్మతల్లి ఉత్సవాలను ఈనెల 19వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి గిరిజన జాతరకు పాడేరు పట్టణం ముస్తాబు అవుతోంది. ఈ ఏడాది కూడా మోదమ్మ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్‌పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ, ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలకు ప్రభుత్వపరంగా సహకారం అందించాలని కలెక్టర్ ఎం.విజయసునీతకు ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, తమర్బ ప్రసాద్‌నాయుడు, శ్రీను, వెంకటరమణ కోరారు. పాడేరు ఐటీడీఏ తరపున అన్ని విధాల సహకరించేందుకు గాను అధికారులతో ఐటీడీఏ పీవో అభిషేక్ సమావేశాలు నిర్వహించారు.

ఉత్సవాలకు సంబంధించి పాడేరు పట్టణంలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా సుమారు ఐదు కిలోమీటర్ల పొడవునా విద్యుత్ దీపాల అలంకరణ పనులు జరుగుతున్నాయి. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొట్టగుళ్లి రామారావు తదితరులు పేర్కొన్నారు.



పాడేరులోని మోదకొండమ్మతల్లి విగ్రహం